# నన్ను ఆదరించండి... గెలిపించండి

- మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటాం
- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పురం మౌనిక రవీందర్ కుమార్ ముదిరాజ్






**మనోహరాబాద్, డిసెంబర్ 8. సిరి న్యూస్) :** ఈ ఎన్నికలలో తనను ఆదరించి లేడీస్ పర్స్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించండి... మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటాం... ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడతామని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పురం మౌనిక రవీందర్ కుమార్ ముదిరాజ్ సోమవారం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. గడిచిన ఐదేళ్లపాటు తాను మండల పరిషత్ అధ్యక్షురాలిగా ఎంతో సేవ చేశామని గుర్తు చేశారు. గ్రామంలో రూ. 50 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు ఎంపీపీ నిధుల ద్వారా చేపట్టామన్నారు. అనారోగ్యం, ప్రమాదాలకు గరై డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న బాధితుల పక్షాన నిలబడి సీఎం ఆర్ఎఫ్ ద్వారా దాదాపు 1000 మందికి పైగా చెక్కులు అందజేసి ఆర్థికంగా ఆదుకున్నామని ఓటర్లకు వివరించారు. దాదాపు 20 మంది యువతీ యువకులకు ఉపాధి కల్పన కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున బీసీ బందు అందజేసి తోడ్పాటు నిచ్చామన్నారు. తనను సర్పంచిగా గెలిపిస్తే ఐదేళ్ల కాలంలో గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి మాజీ ఎమ్మెల్యే, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తూముకుంట నర్సారెడ్డి సహకారంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అందజేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



# కళ్ళకల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తాం

### సర్పంచ్ అభ్యర్థి తుమ్మల పుష్పలత వెంకటేశ్వరరావు

**మనోహరాబాద్, డిసెంబర్ 8 (సిరి న్యూస్) :** కాళ్లకల్ గ్రామ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తామని, తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పాటుపడతామని టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తుమ్మల పుష్పలత వెంకటేశ్వరరావు యాదవ్ ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ మహిళాలను కలుసుకొని కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తాను సర్పంచిగా గెలవగానే మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తామని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి, ఐదేళ్లలో దశలవారీగా గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. ప్రతి వాడలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపడతామన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు ఉదయం, సాయంత్రం రెండు పూటలా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వాడలో చీకటి సమస్య పరిష్కారం కోసం వీధిలైట్ల ఏర్పాటుకు చేస్తామన్నారు. తనను సర్పంచ్ గా గెలిపించగానే బాధ్యతలు చేపట్టి ప్రతినెల ఒకసారి మహిళా సమావేశాలు నిర్వహించి మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆమె మహిళలకు హామీ ఇస్తున్నారు.